ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 20.03.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి చైర్మన్ అనిల్ కుమార్ చెప్పారు.
2. మాజీ మంత్రి హరీష్ రావుపై నమోదైన ఫోన్ ట్యాపంగ్ కేసును హైకోర్టు ఈరోజు కొట్టేసింది.
3. 10వ తరగతి పరీక్షలు రేపు ప్రారంభమవుతాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి.
4. సినిమాలలో మహిళలను కించపరచడంపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ హెచ్చరించింది.

--------------------------------

**ఇసుక బజార్ ప్రారంభం**

సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హైదరాబాద్ నగరం చుట్టూ ప్రతి 30 కిలో మీటర్లకు ఒక ఇసుక బజారును ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి తెలిపారు. ఇసుక విక్రయాల్లో దళారుల మోసాలను అరికట్టే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం వట్టినాగులపల్లిలో

ఇసుక బజార్ ను ఆయన నిన్న ప్రారంభించారు. ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందని, సన్న ఇసుక ధర టన్నుకు 18 వందల రూపాయలు, దొడ్డు ఇసుక టన్ను 16 వందలుగా నిర్ణయించామని, ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడం ద్వారా పొందవచ్చని చెప్పారు. ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ శశాంకల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీటీసీ రంగారెడ్డి**

-------------------

**హరీష్ రావు కేసు**

బీఆర్ఎస్ నాయకుడు, శాసనసభ్యుడు టి.హరీష్ రావుపై నమోదైన ఫోన్ ట్యాంపింగ్ కేసును హైకోర్టు ఈ రోజు కొట్టివేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, విచారణ చేయకుండా గత ఏడాది డిసెంబర్ లో తనపై ప్రభుత్వం కేసు నమోదు చేసిందంటూ హరీష్ రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. .సుదీర్ఘ వాదనల తరువాత, న్యాయస్థానం ఆయన వాదనతలో ఏకీభవిస్తూ, కేసును కొట్టి వేసింది.

**డెస్క్**

---------------------------

**పదవ తరగతి పరీక్షలు**

రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షులు రేపు ప్రారంభమవుతాయి. వచ్చే నెల 4 వ తేదీ వరకు కొనసాగుతాయి. ప్రతిరోజు ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుంది. పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఆ పరిసరాల్లో బీఎన్ స్ కింద 163 సెక్షన్ విధించారు.

డెస్క్

---------------------

**పది పరీక్షలు-ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో పదవ తరతగి పరీక్షల కోసం 36 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. జిల్లావ్యాప్తంగా 6779 విద్యార్థుల హాజరుకావలసి ఉంది.రేపటి నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు.

**పీటీసీ...ఆసిఫాబాద్**

-----------------

**పది పరీక్షలు...వికారాబాద్**

వికారాబాద్ జిల్లాలో రేపు ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటయ్యాయి. జిల్లాలో మొత్తం 12 వేల 903 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారు. పరీక్షల ఏర్పాట్లపై జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అందిస్తున్న నివేదిక...........

------------ **బైట్** ------------

**పీటీసీ...వికారాబాద్గ్లోబల్**

--------------------------

**పది పరీక్షలు...మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 21వ తేదీన ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల కోసం 49పరీక్ష కేంద్రాలు ఏర్పాటయ్యాయి. జిల్లాలో 9వేల 198మంది విద్యార్థులు

పరీక్షలకు హాజరుకావలసి ఉందని జిల్లా విద్యాశాఖాధికిరి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**పీటీసీ, మంచిర్యాల జిల్లా**

-------------------------

**పది పరీక్షలు-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాలో రేపు ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్ష కోసం 46 కేంద్రాలు ఏర్పాటయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8,194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉంది. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతరం విద్యుత్ సరఫరా, ప్రతి సెంటర్ వద్ద ఇద్దరు వైద్య సిబ్బందిని నియమించామన్నారు.

**పీటీసీ...మహబూబాబాద్**

---------------

**పది పరీక్షలు...నాగర్ కర్నూలు**

నాగర్ కర్నూలు జిల్లాలో 10 వేల 598 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉంది. అందుకోసం 60 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు.

**పీటీసీ..నాగర్ కర్నూలు**

---------------------

**పది పరీక్షలు...ఖమ్మం**

ఖమ్మం జిల్లాలో 97 కేంద్రాల్లో మొత్తం 16 వేల 788 మంది పరీక్షలకు హాజరుకానున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద రేపటి నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని పోలీసు కమిషనర్ సునిల్ దత్ చెప్పారు.

**పీటీసీ..ఖమ్మం**

----------------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**గ్లోబల్ కెపాబిలిటి సెంటర్**

హైదరాబాద్ లో గ్లోబల్ కెపాబిలిటి సెంటర్ (జీసీసీ) నెలకొల్పేందుకు అమెరికాకు చెందిన ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం మెక డోనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన కుదుర్చుకుంది. ఆ సంస్థ చైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్ కీతో , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిన్న ఒప్పందం కుదుర్చుకున్నారు. పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన పరంగా రాష్ట్రానికి ఇది కీలకమలుపుగా అధికారిక ప్రకటన అభిప్రాయపడింది. ఈ సంస్థ ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ హైదరాబాద్ ఎంపిక కావడం ఆనందదాయకమని ముఖ్యమంత్రి

హర్షం వ్యక్తం చేశారు. కాగా, ప్రారంభంలో ఈ కేంద్రం 2 వేల మందికి ఉపాధి కల్పిస్తుంది.

**ఎఎస్ఎల్**

------------------------

**మహిళా కమిషన్**

సినిమాలలో మహిళలను కించపరిచే, అసభ్యకరమైన నృత్యాలను వెంటనే నిలిపివేయాలని,దర్శకులు, కొరియోగాఫర్లు, సంబంధిత వ్యక్తులు బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సూచించింది. ఇటీవల సినిమాలలో మహిళలను కించపరిచేలా వస్తున్న డ్యాన్స్ లపై వచ్చిన ఫిర్యాదులపై కమిషన్ స్పందించింది. ఈ విషయంలో సినీ ప్రముఖులు స్వీయ నియంత్రణ పాటించాలని సూచించింది. సినిమా వినోదానికే పరిమితం కావాలని, సమాజంలోని వివిధ వర్గాల వారిని కించపరిచేలాంటి చిత్రీకరణపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ హెచ్చరించింది.

**ప్రెస్ నోట్**

-------------------

**వాతావరణం**

రాష్ట్రంలో రేపటి నుంచి మూజు రోజుల పాటు వాతావరణం చల్ల బడుతుందని పలు జిల్లాల్లో ఉరములతో కూడిన మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. నిన్న చాలా జిల్లాల్లో 41 డ్గ్రీలుకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా బామారంలో అత్యధింకగా 41.8 డిగ్రీలు,

ఆధిలాబాద్ లో 41.3, నిజామాబహాద్ లో 41.2, ఆసిఫాబాద్ లో 41.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

**డెస్క్**

----------------------

**ప్రపంచ పిచ్చుకల దినోత్సవం**

ఈ రోజు పిచ్చుకల దినోత్సవం.మానవాళికి మేలు చేసే ఈ పక్షి జాతి కాలుష్యం, సెల్ ఫోన్ టవర్ ల వల్ల వచ్చే తరంగాల రెడీయేషన్ అంతరిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పక్షి సంతతిని కాపాడే ప్రయత్నాల్లో భాగంగా కరీంనగర్ కు చెందిన ఆనంతుల రమేష్ వాటి కోసం పల్లెటూరు వాతావరణం సృష్టించాడు. దానిపై ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

----------- **బైట్** -----------

**పీటీసీ...కరీంనగర్**

----------------------------

**Miss World:**

రాష్ట్రం 72 వ మిస్ వరల్డ్ పోటీలకు వేదిక కానుంది. మే నెల 31న జరిగే తుది పోటీకి ముందుగా జరిగే పలు ఈవెంట్లు, పోటీలు, పర్యటనలకు మే 7 నుంచి రాష్ట్రం ఆతిధ్యం ఇవ్వనుంది. రాష్ట్రంలో మొదటిసారి జరుగుతున్న ఈ పోటీలలో 140 దేశాలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఈ సందర్భంగా రాష్టంలోని అత్యుత్తమ పర్యాటక కేంద్రాలు, ఆరోగ్య సదుపాయాలు, విభిన్న ఆధ్యాత్మిక సంస్కృతులు,సినిమా వినోద రంగ సదుపాయాలు, ఎంపిక చేసిన సాంస్కృతిక,

ఆహార ప్రాసస్త్యం వంటి పలు అంశాలను ప్రపంచదేశాలకు ప్రదర్శించే అరుదైన అవకాశం లభించినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

**MSL**

---------------------------

**నెహ్రూ యువ ఉత్సవ్**

యువతకు చదువుతో పాటే వివిధ కళలలో ప్రవేశం తప్పనిసరని కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో జరిగిన జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కు ఆయన హాజరయ్యారు. కాగా, నెహ్రు యువకేంద్ర కో ఆర్డినేటర్ వెంకట రాంబాబు మా ఆకాశవాణి ప్రతినిధి తో మాట్లాడుతూ....

**---------- బైట్ ----------**

**పీటీసీ.... కరీంనగర్**

--------------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------------------